# విముక్తి

కె. మోహనరావు



ండ నిప్పులు చెరుగుతుంది. గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది. వీధులు ర్మానుష్యంగా వున్నాయి. రాజారావు సైకిల్ పులో తన పని తను చేసుకు పోతున్నాడు. ఇద్దరు నివాళ్లు వున్నా రాజారావుకి వూరికే కూర్చోబుద్ధి ాదు. వాళ్లతో సమానంగా పని చేస్తాడు. ప్రక్కన వధానిగారు కుర్చీలో కూర్చుని పేపరు చదువు కుంటున్నారు. ఆయన ఖాళీ సమయం అంతా రాజారావు షాపులోనే గడిపేస్తారు. ఇది యీనాటిది కాదు. సరిగ్గా పదిహేను సంవత్సరాలనుండి జరుగు తోంది. అందరు హాస్యానికి అవధానిగారికి షాపులో వాటా వుంది అంటారు. అయినా ఆయన లెక్క చెయ్యరు రాజారావంటే ఆయనకు అమిత వాత్సల్యం. రాజారావు పొరపాటున యీ ప్రపంచంలో పుట్టాడని ఆయన నమ్మకం. రాజారావు పదహారేళ్లప్పుడు తండ్రిని పోగొట్టుకుని తల్లిని, యిద్దరు తమ్ముళ్లని, యిద్దరు చెల్లెళ్లను ఆస్తిగా సంపాదించుకున్నాడు. పుస్తకాలు విసిరికొట్టి సైకిల్‌షాపులో ప్రవేసించాడు. అప్పటినుండి అతని భుజస్కంధాలమీద సంసారం నడిచిపోతుంది. ఇద్దరు చెల్లెళ్లకు పెళ్లి చేసాడు. తమ్ముళ్లను చదివించాడు. సైకిల్‌షాపుకి వోనరు అయ్యాడు. ఇవి సాధించటానికి సరిగ్గా పద్దెనిమిది సంవత్సరాలు పట్టింది.

"భోజనానికి వెళ్ళటంలేదూ" అవధానిగారు ప్రశ్నించారు.

"లేదండి. పని చాలవుంది. భోజనం పంపమని చెప్పివచ్చాను" అన్నాడు రాజారావు.

"పనులెలాగూ వుంటాయోయ్. అందుకోసం కడుపు మాడ్చుకోకూడదు"

"నిజమేనండి కాని సాయంత్రానికి యీ నాలుగు కొత్తసైకిళ్ళు బిగించెయ్యాలి. పిల్లలకి కొత్తమోజు యెంతుంటుందో మీకు తెలుసుగా. వాళ్ళఆశ నిరాశ చెయ్యటానికి మనస్సు వొప్పదు."

అవధానిగారు పేపరు కిందికిదించి రాజారావు వంక వాత్సల్యంతో చూసారు. రాజారావు జీవితంలో అనుభవించిందిలేదు. తన జీవితం తమ్ముళ్లకు, చెల్లెళ్లకు అర్పించాడు. అంతలో రాజారావుచేతిలో పని ఆగిపోవటం తదేకంగా రోడ్డుమీదికి చూడటం చూసి ఆయనకూడ రోడ్డువైపు చూసారు.

రోడ్డుమీద పార్వతి కనిపించింది. పార్వతి అందమయింది. అయినా కుంకుమ నోచుకోలేదు. పెళ్ళయిన సంవత్సరంలోపునే భర్తను పోగొట్టుకున్న అభాగ్యరాలు. ఆమెకిప్పుడు ముప్ఫయి సంవత్సరాలు. ఆమె సంఘసంస్కర్త రాఘవరావు చెల్లెలు. స్కూల్లోటీచరుగా పనిచేస్తుంది. తీరికసమయాల్లో ప్రయివేట్లు చెప్తుంది. ఆ పైన యింట్లో చేతినిండాపని.

పార్వతిని చూసినప్పుడల్లా రాజారావు కళ్ళల్లో యేదో వెలుగు కనిపిస్తుంది. ఆమె కనిపించేంతవరకు చూసి తర్వాత నిట్టూర్పువిడిచి పనిలో నిమగ్నుడయ్యాడు.

"పాపం బానిస" అన్నారు అవధానిగారు.

రాజారావు కంగారుపడిపోయి "యెవరు" అని అడిగాడు.

"అదే పార్వతి నంటున్నాను. చాలా వుత్తము రాలు. అన్న పేరుకి సంఘసంస్కర్త అయినా చెల్లెలు పెళ్ళిమాట ఎత్తడు"

"కారణం"

"కారణం చాలాచిన్నది. పార్వతి రెండుచేతులా సంపాదిస్తుంది. యింటిలో బండెడుచాకిరి చేస్తుంది. అటువంటి పెన్నిధి చేతులార వదులుకోవటానికి చాల విశాలహృదయుడయి వుండాలి"

"స్వార్థం" కోపంగా అన్నాడు రాజారావు.

"బానిసత్వం యెప్పుడో రూపుమాసిపోయింది కాని యిది అంతకంటే హీనమయింది. కొందరి బ్రతుకులు చాల హేయమయిన బ్రతుకులోయ్.

యెన్నోసాపాలుచేస్తేకాని అటువంటి నిక్రృష్టజీవితం లభించదు'' అన్నారు బాధగా.

''అందుకు పరిష్కారంలేదా మాస్టారూ'!

''యెందుకులేదు. పార్వతి తనంతతాను ముందడుగువేసి పెళ్ళి చేసుకోవాలి.''

రాజారావు ముఖంలో బాధ ద్యోతకమయింది. మౌనంగా అవధానిగారిమాటలు మననం చేసుకుంటూ వుండిపోయాడు.

అవధానిగారు తిరిగి ''చూడు రాజారావు మనిద్దరి స్నేహం ఒకనాటిదికాదు. నీ సంగతి నాకు తెలుసు. నీ హృదయం అమృతమయం. అందరికి సంతోషం పంచిపెట్టాలని అనుకునే స్వభావం కాని పరిస్థితులు గమనించుకోవాలి. అపాత్రదానం పనికి రాదు. పార్వతీ బానిస అన్నానుకదూ, అదే బహుశ నీకుకూడ వర్తిస్తుంది'' అన్నారు.

రాజారావు చేతిలోరెంచి వదిలేసి ఆయనవంక తెల్లబోయి చూసాడు.

''క్షమించు రాజారావు. నీ మనస్సు కష్ట పెట్టాలని నా వుద్దేశ్యంకాదు. నిజం చెప్పాను. నీకు ముప్ఫయిఅయిదు సంవత్సరాలు పైబడినా మీ అమ్మగారికి నీ పెళ్ళి చెయ్యాలనే వుద్దేశ్యం కలుగ లేదు. వచ్చిన సంబంధాలు వెనక్కి త్రిప్పివేసింది. కారణం యేమిటోతెలుసా. వడ్డించిన విస్తరి యెవరు వదులుకోరు. నీకు పెళ్ళాం బిడ్డలువుంటే వాళ్ళని చూడవేమో అని ఆమె భయం. యింకొక వింత విషయం యేమిటంటే మిగతాపిల్లల మీదున్నప్రేమ నీ మీద కనిపించదు. నీ మీద అధికారం, వాళ్ళమీద ప్రేమ, ఆమె మనస్సు రాయిచేసుకుంది. అందరి సుఖం కోసం నిన్ను బలిదానం చేసింది. మీ చెల్లెళ్లకు తముళ్ళకు నీవంటే ప్రేమలేదు. కేవలం నీవు వాళ్ళ సాధకబాధకాలు తీర్చవలసిన మనిషివి. కోరటం వాళ్ళ జన్మహక్కు. తీర్చవలసిన బాధ్యతనీది. ఇది ఇంటికి పెద్దవాడై పుట్టినందుకు దేవుడిచ్చిన శాపం. ఆ యింటి నాలుగు స్తంభాల్లో నువ్వొకడివి.''

రాజారావు ముఖం వుగ్రరూపం దాల్చింది.

# విముక్తి

''మాస్టారూయివాళ మీరు చాలా వింతగా మాట్లాడు తున్నారు'' అన్నాడు కోపంగా.

''అవును రాజారావు. అందుకే క్షమించ మన్నాను. మనిద్దరిమధ్యవున్న స్నేహం చాల సున్నిత మైనది. నా మనస్సులోవున్నది చెప్పటం మంచిదిగా తోచింది. నీ బాగు నాకు కావాలి. హాయిగా పెళ్ళి చేసుకో. జీవితంలోవున్న మాధుర్యంకూడ చవిచూడు. జీవచ్ఛవంలా బ్రతకటం అమానుషం''

రాజారావు దిగ్గునలేచాడు. ''మాస్టారూ మీ వంట్లో బాగోలేదు. వెళ్ళి విశ్రాంతి తీసుకోండి'' అన్నాడు కోపంగా.

అవధానిగారు అవాక్కయి చూసారు. ఓడి పోయానని తలఅడ్డంగాఊపి న్యూస్‌పేపరు టేబిల్ మీదపెట్టి లేచినుంచున్నారు.

''రాజారావు నువ్వు నాకు కొడుకులాంటివాడివి. యింతకాలం బిగపెట్టిన బాధ,భావాలు నీకు చెప్పటం ధర్మం అనిపించింది. అందుకని వెళ్ళగక్కేసాను. నా మనస్సు తేలికఅయింది. నీకు యీ షాపు, యిల్లు తప్పించి బయట ప్రపంచం తెలియదు. దేవుడే నిన్ను కాపాడతాడు. వస్తాను'' అని వికలమయిన మనస్సుతో భారంగా అడుగులు వేసుకుంటూ వెళ్ళి పోయారు.

రాజారావు కండ్లఅంచులమీద నీళ్ళు నాట్యం చేసాయి. రాజారావు గుండెలు ఎవరో పిండినట్లు అనిపించింది. యింతకాలం పార్వతిమీద సానుభూతి చూపించాడు. అదే విషయం తనకి వర్తిస్తుందని అనుకోలేదు. తను ముప్ఫయిఅయిదు సంవత్సరాలు వచ్చేదాకా వంటరిగా యెలా వుండిపోయాడు. అమ్మ యెప్పుడు పొరపాటునకూడ పెళ్ళిప్రస్తావన తేలేదు. పోనీ తమ్ముళ్ళను, చెల్లెళ్ళను సంతృప్తిపరచగలిగాడా, లేదు. పెళ్లిళ్ళుచేస్తే యింకా పెద్ద సంబంధాలు తేలేదని ఆంక్ష. నగలుకొంటే ఇంకా ఎక్కువ పెట్టికొనలేదని నిష్ఠూరాలు బట్టలు వచ్చలేదు. తనకి స్వార్థపరుడు అనే బిరుదు యిచ్చేసి అత్తవారింటికి కళ్ళు నీళ్ళతో వెళ్ళి పోయారు చెల్లెళ్ళు. తమ్ముళ్ళు తనని తెలివి తక్కువ వాడిగా జమకట్టేసారు. తను పెద్దగా చదువుకో లేదు. యింగ్లీషు సినిమాలు చూడలేదు సినిమా యేక్టర్ల పేర్లు తెలియవు. వాళ్ళలాగ బెల్‌బాటమ్స్ వెయ్యలేదు. సైకిలెక్కి జుంయ్ మని వూరంతా సర్వే చెయ్యలేదు. వాళ్ళ దృక్పథంలో తను రాతి యుగం వాడు. మరి తల్లి సంగతేమిటి? అవధాని గారు చెప్పినట్లు నిజం స్పష్టంగా కనిపిస్తూనేవుంది. తల్లి అందర్ని ప్రేమగా చూస్తూంది. వాళ్ళ ఆలనా పాలనా చూస్తూంది. తన దగ్గరకు వస్తే సెడ సరం, పుల్ల విరుపు మాటలు వస్తాయి. రాజారావు యీజీచెయిర్‌లో కూలబడి పోయాడు. ఆలోచనలు ముసురు కొచ్చాయి. బుర్ర వేడెక్కిపోయింది.

గడియారం రెండు గంటలు కొట్టింది

''అయ్యగారు, భోజనానికి వెళ్ళరా. పో నీ నేను వెళ్ళి తెస్తాను'' అన్నాడు పనికుర్రవాడు.

''వద్దు, నేనే వెళ్తాను'' అని లేచాడు రాజారావు. మనస్సు భారంగా వుంది. అమ్మ భోజనం యెందుకు పంపలేదు. తనంటే యెవరికి ప్రేమలేదు.లోపల కోపం, పైన ఎండ. అడుగులు గబ గబ ముందుకు పడ్డాయి.

తలుపు కొట్టగానే జానకి వచ్చి తలుపు తీసింది.

రాజారావు లోపల అడుగు పెట్టలేదు. ''భోజనం యెందుకు పంపలేదు'' అని సూటిగా అడిగాడు.

''బాగుంది, బయటినుంచి అరవకపోతే లోపలికి రావచ్చుగా'' అంది జానకి కోపంగా.

''నేను అడిగిందానికి సమాధానం రాలేదు''

''చిన్నాడికి తలనెప్పిగా వుంది. పెద్దవాడు షాపుకి రావటానికి వెనకాడుతున్నాడు''

''అంటే నేను అంత హీనమయిన పని చేస్తున్నానా''

''అలా అని కాదు. ఎమ్. ఎ. చదివేవాడు యెన్నో కలలు కంటాడు, వాళ్ళ దర్జాలు వేరు. వాళ్ళ వూహలు వేరు. వాళ్ళని అనిమాత్రం లాభమేముంది''

''నేను యీ యింటిలో వుండటం కూడ నచ్చదేమో'' అన్నాడు రాజారావు కోపంగా.

బాగుంది యివన్నీ అర్థం చేసుకోవటానికి చదువు, సంస్కారం వుండాలి. ఊరికే వాడ్ని ఆడి పోసుకోవటం యెందుకు. ఈ మధ్య వాళ్ళంటే నీకు పడటం లేదు''అంది జానకి భృకుటి ముడిచి వేస్తూ.

''నిజం అమ్మా. నాలో చదువు, సంస్కారం లేవు. ఉత్తి స్వార్ధపరుడ్ని'' అని వెనక్కితిరిగి కోపంగా అడుగులు వేసుకుంటూ తిరుగుముఖం పట్టాడు.

''అదేమిటి అలా వెళ్ళిపోతున్నావు. భోజనం చెయ్యవూ'' అన్న జానకి మాటలకు రాజారావు జవాబు చెప్పలేదు.

రాజారావు అవధానిగారి యింటికివెళ్లి తలుపు తట్టాడు. తలుపుతీసిన అవధానిగారు క్షణం తెల్లబోయి తర్వాత తృప్తిగా నవ్వారు.

''లోపలికి రావోయ్. నీ గురించే ఆలోచిసు

## గొప్పవాడు [•]

— గుడిమెట్ల గోపాలకృష్ణ

అగాధాల్ని పూడ్చు
ఆత్మీయతల్ని రగిలించు
అనురాగాల్ని పంచు
సత్యాన్వేషణ జరుపు...
అవకాశాలు పొందు-
అర్థాలు నింపు
ఆదరణలు పొందు
ఆత్మగౌరవం పెంచు...
చరిత్ర లిఖించు
మనుషుల్ని చదువు
దేశాన్ని పూజించు
నిన్ను నువ్వు తెల్సుకో...

కడుపు నింపుకో
కన్నీళ్ళు తుడుచుకో
కరువు పోగొట్టుకో
కష్టిస్తానని ప్రతిజ్ఞ చేసుకో...
జీవితాన్ని తెల్సుకో
జీవితాన్ని ఆనందించు
జీవితంలో జీవించు
జీవితాన్ని ప్రేమించు...
అన్నీ ఆచరించలేనపుడు
ఆదర్శాలు వల్లించక్కర్లేదు
'ఎదుటివాడి కన్యాయం చెయ్యకు'
ఈ లోకానికి గొప్పవాడివే !!

న్నాను నేను చేసింది తప్పేమోనని బాధ పడుతున్నాను.''

''నన్ను లోపలికి రానివ్వకుండా అన్నీ యీ మధ్యాహ్నపు వెన్నెలలో చెప్పేస్తున్నారు.''

అవధానిగారు నవ్వి ''రా, యెందుకో మనసు పరుగెడుతుంది. నేను చేసింది తప్పు కాదు అని నిరూపించుకోవటానికి తహ తహ లాడుతున్నాను'' అన్నారు లోపలికి దారితీస్తూ.

రాజారావు ఆయన్ని అనుసరించి కుర్చీలో కూర్చున్నాడు.

''మాస్టారు మీరు చెప్పింది నిజం'' అన్నాడు రాజారావు.

అవధానిగారు సంభ్రమాశ్చర్యాలతో చూసారు.

''దానికి పరిష్కారం చెప్పండి''

''అది నావల్ల కాదోయ్. జరుగుతున్నది కళ్లకు చూపెట్టటం వరకే నావల్ల అయింది. సమస్య పరిష్కారం చెయ్యాలంటే అనేక మార్గాలున్నాయి. నేను చెప్పింగ నీకు నచ్చదు. నీ సమస్యలు అన్నీనాకు తెలియవు. ఒక్కసారి బుర్రలో ఆలోచనపడ్డాక అన్నీ పరిష్కరించుకోగలిగే విచక్షణశక్తి నీలోవుంది. నువ్వు నిజంగా గుర్తించావంటే నాకు చాల ఆనందంగా వుంది''

''నిజం గుర్తించాను కాని అది వొప్పుకోలేక పోయాను మీరు కుండబ్రదలు కొట్టినట్లు చెప్పి నన్ను సుషుప్తినుండి లేపారు. వస్తానండి. మీకు ఈ విషయం చెప్పివెళ్దామని వచ్చాను''అని లేచి బయటికి వెళ్ళిపోయాడు.

అవధానిగారి కండ్లల్లో సంతోషరేఖలు కొట్టొచ్చినట్టుగా కనిపించాయి.

మర్నాడు ఆదివారం రాజారావు ప్రొద్దుటేలేచి తలస్నానంచేసి బయటకి వెళ్ళటానికి తయారవుతూ ''అమ్మా, టిఫిన్ చప్పునపెట్టు. నేను వెళ్ళాలి'' అన్నాడు.

''ఒక్క క్షణంఆగు. సురేష్‌ని ముందుగా తిన నియ్యి. వాడికి అర్జంటుగా పనివుందట.''

''మార్నింగ్ షోకి యింకా చాలటయింవుంది'' అన్నాడు రాజారావు.

'వారేయ్! నువ్వెప్పుడు అంతే. జీవితంలో ఆనందించే వయస్సు యిది. నువ్వు యెప్పుడూ వాడి వెనుక పడి సాధించటం బాగోలేదు.''

రాజారావు శూన్యంలోకి చూస్తూ కూర్చుండి పోయాడు. పది నిముషాల తర్వాత జానకి టిఫిన్ తెచ్చింది. రాజారావు టిఫిన్ తిననారంభించాడు.

''అన్నట్టు మరిచిపోయాను. నిన్ననే చెప్దామనుకున్నానుకాని నీ ధోరణి బాగోక చెప్పలేదు. మన రమేష్ వాళ్ళ క్లాస్‌మేటుని ప్రేమించాడట. ఆమె తల్లిదండ్రులు అంగీకరించి మాట్లాడటానికి నిన్న వచ్చారు. నీతో మాట్లాడదామనుకున్నారు. నేను మాట్లాడానులే'' అంది జానకి.

రాజారావు మాట్లాడలేదు.

''ఏం మాట్లాడవు ?''

''మాట్లాడటానికేముంది? నువ్వు యేమంటావో నాకు తెలుసు. ఇంట్లో పెద్దవాడుండగా చిన్నవాడికి పెళ్లేమిటి అని అంటావు. అవునా'' అని ఆమె ముఖంలోకిచూసాడు.

జానకి ముఖంలో కళాకాంతులు మాయమై పోయాయి. సిగ్గుతో తల దించుకుని అచేతనంగా వుండిపోయింది.

''నేను అన్నదాంట్లో తప్పు వుందా'' అని అడిగాడు రాజారావు.

''లేదు. నీ పెళ్లి అవ్వాలనుకో. ఏది సరిఅయిన సంబంధం వస్తేగా'' అంది మెల్లగా.

''నీ పిచ్చిగాని యెలా వస్తుంది? దానికి అర్హతలుండాలి. ఏదో గానుగయెద్దు లాంటి జీవితం నడుపుతున్నాను. పెళ్లికి చదువు, సంస్కారం, వయస్సు అన్నీ వుండాలి. అందులో ఏ వొక్కటి నాలో లేవు. ఊరకే అన్నాను. ఇంతకి వాడి విషయం ఏమాలోచించావు.''

''అర్థంకావటంలేదు. పిల్ల అందంగా వుంటుందట. వాడా ముచ్చటపడుతున్నాడు. ఇల్లు కళకళలాడుతుంది. చెయ్యటమే మంచిదని అనుకుంటున్నాను'' అంది రాజారావు వంక సాలోచనగా చూస్తూ.

''నిజమేనమ్మా! వాడికి యిరువయినాల్గేళ్ళు వచ్చేసాయి. నేను పదహారేళ్ళప్పుడు కుటుంబ బాధ్యతలు నెత్తిన వేసుకున్నాను. నీవు యింతకాలం వాడికి ఊపిరి సలపనిచ్చావు. కుటుంబ భారం వాడికిచ్చి నేనుకూడ కొంచెం నడుం వాలుద్దామను కుంటున్నాను.''

''అంటే'' అంది జానకి విస్మయంతో.

''నేను పని మానేసి ఇంట్లో కూర్చుంటాను.''

''ఇల్లు యెలా గడుస్తుంది?'' జానకి కంగారుగా అడిగింది.

''నీకేం బయంలేదు. చదువులేనివాణ్ణి, చిన్న వయస్సులోనే నే ఆదుకోగలప్పుడు, ఎం. ఏ. చదివినవాడు, తెలివిగలవాడు వాడికేం లోటు. వెంటనే నువ్వు ఉవ్విళ్ళూరుతున్నట్టు ఏ కలక్టరో అయిపోతాడు. నీకు కొడుకులు కోడళ్ల సేవలకు కొదువవుండదు.'

''నీకు వాడి పెళ్లి ఇష్టంలేదని నిష్కర్షగానే చెప్పవచ్చుగా'' అంది జానకి కోపంగా.

''నేను ఎవర్ని అడ్డు చెప్పటానికి? చేసేదానివి నువ్వు. చేసుకునేదివాడు. అయితే ఆలోచించవలసిన విషయం ఇంకొకటి వుంది. సైకిల్‌షాపు రాజారావు యింట్లో అంత చదువుకున్నవాడు, వాడి శ్రీమతి యెలా వుండగలరు? రెక్కలు వచ్చాక యీ గూటిని నమ్ముకుంటారని అనుకోను.''

''అయితే అన్నగా నీ బాధ్యత ?''

''తల్లిగా నీ బాధ్యత ఎంత వుందో అందులో ఆరోవంతుకూడ నాదికాదు. అయినా ఎముకలు విరిగేట్టు పని చేస్తున్నాను. నన్ను యేనాడు తల్లిగా కాకపోయినా సాటి మనిషిగాకూడ చూడలేదు. నేను మీ అందరికి సేవ చెయ్యటానికి నా జీవితం వ్యర్థం చెయ్యదలచుకోలేదు.''

''అయ్యోరామ! ఏమిటి! యేనాడు లేనిది యివాళ యింత విపరీతంగా మాట్లాడుతున్నావు. పిచ్చిపట్టిందా ఏమిటి? ఏం మాట్లాడుతున్నావో నీకే తెలియదు.''


''ఇప్పుడే నిద్రనుండి మేల్కొన్నాను అమ్మా! వున్న పిచ్చి వదిలిపోయింది. నీకు ఏమి భయంలేదు. చెణుకులు లాంటి కొడుకులు ఇంకా ఇద్దరున్నారు. వాళ్ళిద్దరు నీకు రెండు కళ్ళలాంటివాళ్ళు. నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తారు. వాళ్ళ ఉద్యోగాలకు భయంలేదు. ఎంతకాలమని వాళ్ళు సైకిల్‌షాపు రాజారావు తమ్ముళ్ళుగా చెలామణి అవుతారు.''

''ఇంత అర్థంతరంగా వాళ్ళని ఉద్యోగాలు వెతుక్కోమంటే యెక్కడ్నుంచి వస్తాయి.''

''నేను రెండు నెలలకు సరిపోయేందుకు రెండువేల రూపాయలు యిస్తాను. నేను పోతున్నాను. యీ యింటికి నాకు ఋణం తీరిపోయింది'' అని గబగబ బైటకు వెళ్ళిపోయాడు.

జానకి నిశ్చేష్టురాలై నేలమీద కుప్పగా కూలి పోయింది.

రాజారావు అదివారం అయినా షాపు తెరిచాడు. పనివాళ్ళు యెలాగు రారు. పార్వతి యెప్పుడు వెళ్ళేది, ఎప్పుడు వచ్చేది రాజారావుకి కంఠస్థంగా వచ్చు. ఆదివారాలు సరిగ్గా పది గంటలకు వెళ్తుంది ట్యూషన్లు చెప్పటానికి.



పార్వతి దూరంగా కనిపించగానే లేచి రోడ్డు మీదకి నడిచాడు. పార్వతి తెల్లటిచీరలో అందంగా కనిపించింది. ముఖంమీద బొట్టు లేకపోవటం దేవుడు చేసే అన్యాయాల్ని గుర్తు చేసింది. పార్వతి దగ్గరకు రాగానే ''నమస్కారమండి' అని నమస్కరించాడు.

పార్వతి తలయెత్తి రాజారావుని చూసింది. రాజారావు ఆమెకు తెలుసు. రోజు వచ్చిపోయేటప్పుడు రాజారావుని చూస్తూనే వుంటుంది. పార్వతి రాజారావువంక ప్రశ్నార్థకంగా చూసింది.

''మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. మీరు వస్తే షాపులో కూర్చుని మాట్లాడుకుందాం''

పార్వతి ఆశ్చర్యంగా చూసి''నాకు ట్యూషన్స్‌కి టైం అయిపోయింది. అయినా నాతో మీకేం పని'' అంది.

''వుంది. యిది మన వ్యక్తిగత విషయాలకు సంబంధించింది. నేనంటే మీకు భయమనుకుంట''

''లేదు. మీ గురించి అంతా తెలుసు. సగే పదండి.''

రాజారావు పార్వతికి కుర్చీ చూపించాడు. పార్వతి కూర్చున్నాక ''మీకు యెలా చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. మనిద్దరికి పెద్దవాళ్ళున్నా లేనట్లుగానే వుంది. మీరంటే నాకు యెంతో అభిమానం, గౌరవం వున్నాయి. నాకు మీతో తూగగల చదువు. సంస్కారం లేవు. అయినా సాహసిస్తున్నాను. మీరు నన్ను ఎంతో ఆకట్టుకున్నారు. మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను. నన్ను పెళ్ళి చేసుకుని నా జన్మను పునీతం చెయ్యండి'' అన్నాడు.

పార్వతి కూర్చున్నచోటే బిగుసుకు పోయింది. తర్వాత సంభాళించుకొని ''నేను వితంతువుని. పెళ్ళి చేసుకుంటానని యెలా అనుకున్నారు'' అంది మెల్లగా.

'వితంతువు అయినంత మాత్రాన చేసుకోకూడదని యెలా అనుకున్నారు. మగవాడు పునర్వివాహం చేసుకోగలిగినప్పుడు ఆడవాళ్ళకు అంక్షయెందుకు. నాకేమి అభ్యంతరం లేదు. మీరుకూడ నాలాగే బానిస జీవితం గడుపుతున్నారు. మీ అన్నయ్య

జయచిత్ర నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో ఎన్. టి. ఆర్.



## రచయితలకు విజ్ఞప్తి

★ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురణకు పరిశీలనార్థం మా కార్యాలయానికి చాలా ఎక్కువ సంఖ్యలో రచనలు, బొమ్మలు వస్తూంటాయి. నిబంధనలు పాటించి రచయితలు మాతో సహకరిస్తే తప్ప – ఆయా రచనల వైనం వారికి తెలియజేయడం సాధ్యం కాదని మేము పదే పదే విజ్ఞప్తి చేయటానికి కారణంకూడా అదే.

మా కార్యాలయానికి స్వయంగా వచ్చి రచనలు, కార్టూన్‌లు అందజేసేవారుకూడా పరిశీలనానంతరం వాటి వైనం తెలుసుకునేటందుకు తమ రచనలతో పాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరు వుంచడం అవసరం. రచనపై అంగీకారం కాని, అనంగీకారంకాని ఆయా రచయితలకు తెలుపటానికి కనీసం ఆరు వారాలు పట్టవచ్చును. అది కూడా పోస్టు ద్వారా తెలియజేయడమే సాధ్యం.

★ రచనలతోగాక, విడిగా స్టాంపులు పంపడం, స్వయంగా వచ్చి రచనలు, కార్టూన్‌లు యివ్వమని కోరడం చాలామంది చేస్తూంటారు. ఇది చాలా యిబ్బంది కలిగించుతుంటుంది కనుక - తమ రచనతో లేదా బొమ్మలతో స్వంత చిరునామా, హామీ పత్రం మున్నగునవి, జత చేసి యివ్వడం లేక పంపడం చాలా అవసరం.

★ కార్టూన్‌లు పంపేవారు వారికి తిరస్కరింపబడిన కార్టూన్‌లు తిరిగి కావాలనుకుంటే స్వంత చిరునామాగల స్టాంపు లతికించిన కవరు జత చేసి తీరాలి.

★ గేయాలు పంపేవారు వాటితోపాటు స్వంత చిరునామాగల తపాలా కార్డు జత చేయాలి. గేయాలు త్రిప్పి పంపబడవు. —సం.

## విముక్తి

పేరుకి సంఘ సంస్కర్త అయినా మీకు పెళ్లి చెయ్యడు. చేస్తే నెలకు అయిదువందల రూపాయలు నష్టపోతాడు, పైగా జీతం భత్యంలేని పని మనిషి పోతుంది.'' అన్నాడు ఉద్వేగంతో.

పార్వతి కళ్ళల్లో నీరు తిరిగింది. ఆ సత్యం ఆమెకుకూడ తెలుసుకాని స్త్రీగా తెగించి ఏమీ చెయ్యలేకపోయింది. మౌనంగా వుండిపోయింది.

''మీకు ధైర్యం చాలకపోతే పెళ్లి అయ్యాక వేరే ఊరు వెళ్లిపోదాం. భవిష్యత్తుకేమీ భయంలేదు. అది నా హామీ. ఏమంటారు.''

''ఏమో అర్థంకావటంలేదు. ఇటువంటివన్నీ కథల్లో బాగుంటాయి. నిజ జీవితంలో జరుగవు. మరి మీవాళ్ళ సంగతి.''

''ఈ క్షణంలో నాకు యెవరు లేరు. నేను ఏకాకిని. ఆ బెంగ మీకు అక్కర్లేదు. ఈ పెళ్లి వలన మీకు విముక్తి నాకు విముక్తి.''

''సరే అన్నయ్యను అడగండి'' అంది పార్వతి.

రాజారావు ఆమెవంక దీనంగా చూసి ''మీదగ్గర అంత విచక్షణాజ్ఞానం లేదనుకోలేదు. మీరు ఇంకా మీ అన్నయ్యమీద నమ్మకం వుంచుకున్నారా. అంతకంటే కసాయివాడ్ని నమ్మటం మంచిది. చేతులార పెన్నిధి ఎవరు పోగొట్టుకోరు. మీ అన్నయ్య కుసంస్కారుడు.''

''మరి ఏం చెయ్యమంటారు'' అంది అయోమయంగా.

''అయితే నేను చెప్పినట్టు చెయ్యండి. శుక్రవారం సరిగ్గా పదిగంటలకు మీరు అవధానిగారింటికి వచ్చెయ్యండి. అక్కడ్నుంచి రిజిస్ట్రారు ఆఫీసుకి వెళ్ళి పెళ్లి చేసుకుందాం.''

పార్వతి కండ్లల్లో జ్యోతులు వెలిగాయి.

''మీరు మీవాళ్ళకోసం జీవితం అర్పించారు అని విన్నాను కాని మీరు యింత విశాలహృదయులు అనుకోలేదు. మీరు యీవిధంగా తటస్థపడటం నేను చేసిన పూజాఫలం'' అని నమస్కరించి బయటకు నడిచింది పార్వతి.

అవధానిగారు అంతా విని ''చల్లటి వార్త చెప్పావోయ్! నువ్వు మకాం ఇక్కడికి మార్చెయ్యి' అన్నారు.

రాజారావుకి ఆ క్షణంలో అవధానిగారి అండ చూసుకొని వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టు అయింది.

శుక్రవారం సరిగ్గా పదిగంటలకు పార్వతి అవధానిగారి తలుపు తట్టింది. రాజారావు వెళ్లి ఆమెను ఆహ్వానించాడు. పార్వతి బుగ్గలు కెంపులయ్యాయి. రాజారావు తలుపులువేసి పార్వతి రెండు చేతులు తన చేతిలోకి తీసుకుని 'రారేమోనని కంగారుపడ్డాను'' అన్నాడు.

'అదృష్టం తలుపు తట్టినప్పుడు నిరాకరించేంత మూర్ఖురాల్నికాను'' అంది.

రాజారావు లోపలికి వెళ్ళి ఒక పేకెట్‌తెచ్చి ఆమె చేతిలో పెట్టి ' పెళ్ళి చీర, త్వరగా తయారవ్వాలి మరి'' అని నవ్వాడు.

పార్వతి ముఖంలో సిగ్గు అలంకరించింది. పేకెట్ పుచ్చుకుని లోపలికి పారిపోయింది. అయిదు నిముషాలతర్వాత పార్వతి గులాబు రంగుచీర,మాచింగ్ బ్లౌజ్ వేసుకుని అప్సరసలా వచ్చింది.

రాజారావు కళ్ళల్లో జ్యోతులు వెలిగాయి. ''అద్భుతంగా వున్నారు. కాని లోటు వొక్కటే'' అని లోపలికి వెళ్ళి కుంకుమ డబ్బా తెచ్చి ''యీ సింధూరం మన జీవితాలనే మార్చేస్తుంది.'' అని ఆమె నుదుటున బొట్టు పెట్టాడు.

పార్వతి వంగి రాజారావు కాళ్ళకు నమస్కరించింది. రాజారావు ఆమెను లేవదీశాడు. యిద్దరి కళ్ళల్లో వుద్వేగంతో ఆనందాశ్రువులు రాలాయి. ఆ మధురక్షణం అలాగే నిలిచిపోవాలని యిద్దరు మనస్సులో ప్రార్థించుకుంటున్నారు.

అంతలో బయట కారు హారన్ వినిపించింది.

''అవధానిగారు టాక్సీ తెచ్చారు'' అని రాజారావు వెళ్ళి తలుపు తెరిచాడు. నిలువెత్తు పూల దండలు పట్టుకుని గుమ్మంలో నుంచున్న అవధానిగారు యిద్దర్నిచూసి తృప్తిగా నవ్వారు.

ఆ ఇద్దరు ఆయనకు పాదాభివందనం చేసారు.